
# మినీ కథలు:



## 'పుట్టుమచ్చ'

'వంశీ-వంశీప్రియ'

వీరభద్రరావు గుంటూరులోని ఓ గవర్నమెంట్ ఆఫీసులో అప్పర్ డివిజన్ క్లర్క్‌గా పన్చేస్తున్నాడు. అతనికి అర్ధాంతరంగా సత్తెనపల్లి ట్రాన్స్‌ఫర్ అయింది.

ఫామిలీని గుంటూరులోనే వుంచి, జాయిన్ అవడానికి సత్తెనపల్లి వెళ్ళాడు. బస్‌స్టాండ్‌లో బస్ దిగడంతోనే అతని పర్సు ఎవరో కొట్టేశారు. అసలే ఊరు కొత్త. వూళ్ళో తెల్సినవాళ్ళు కూడా ఎవరూ లేరు.

బ్రీఫ్‌కేస్ చేత్తో పట్టుకొని కాళ్ళీడ్చుకొంటూ ఆఫీస్ చేరుకున్నాడు. టైము పది గంట లవడంతో స్టాఫంతా ఎవరి సీట్లలో వాళ్ళు కూర్చొని వున్నారు.

వీరభద్రరావు జాయినింగ్ రిపోర్టిచ్చి తన సీట్లో కూర్చొన్నాడు. అతని మనసంతా చికాకుగా వుంది. ఉన్న డబ్బంతా పర్సులోనే పెట్టాడు తను- యిప్పుడు ఆ పర్సు పోవడంతో జేబులో చిల్లిగవ్వకూడా మిగలలేదు. అతనికేం చెయ్యాలో తోచలేదు.

ఇంతలో వచ్చాడు ప్యూన్ పద్దయ్య. అతనికి నలభై సంవత్సరా లుండొచ్చు. సన్నగా, రివటలా వున్నాడు. అతన్ని చూడగానే వీరభద్రరావుకు సదభిప్రాయం ఏర్పడింది. పద్దయ్య వీరభద్రరావుతో కొంతసేపు మాట్లాడి వెళ్ళిపోయాడు.

మధ్యాహ్నం లంచ్ టైములో స్టాఫంతా భోజనానికి వెళ్ళిపోయారు. వీరభద్రరావు ఏం తోచక నాలుగురోడ్లూ తిరిగి, మళ్ళీ ఆఫీస్ టైముకు తిరిగి వెళ్ళి తన సీట్లో కూర్చొన్నాడు.

పద్దయ్య నవ్వుతూ వీరభద్రం సీటు దగ్గరకొచ్చాడు. ఏమిటన్నట్లు తలెత్తి చూశాడు భద్రం.

"అయ్యగారూ! తమకు వీపుమీద నయాపైసంత పుట్టుమచ్చ వుంది కదండీ!" అన్నాడు పద్దయ్య. "వీడికి పుట్టుమచ్చల జ్యోతిష్యాల పిచ్చి వుంది కామోసు" అని నవ్వుకొన్నాడు భద్రం.

"చెప్పండి అయ్యగారూ?" అడిగాడు పద్దయ్య.

"లేదురా" నవ్వుతూనే జవాబు చెప్పాడు భద్రం.

"అబ్బే వుండి తీరాలి సార్."

"లేదని చెప్పడంలా;" విసుక్కొన్నాడు భద్రం.

"మీరెన్ని చెప్పినా వినను. మీ వీపు మీద నయాపైసంత పుట్టుమచ్చ వుండి తీరాలి. కావాలంటే యాభై రూపాయల పందెం" అయిదు కొత్త పది రూపాయల కాగితాలు టేబుల్‌మీద పెడ్తూ అన్నాడు పద్దయ్య.

యాభై రూపాయలు కంటపడటంతోనే ఆలోచనలో పడ్డాడు భద్రం. తన జేబులో ప్రస్తుతం చిల్లిగవ్వ కూడా లేదు. ఎవర్నయినా అప్పుఅడగాలంటే తెలిసినవాళ్ళెవరూ లేరు. ఊరు కొత్త. స్టాఫ్‌లో ఎవర్నయినా అడగాలంటే మొఖమాటం. తన వీపు మీద పుట్టుమచ్చ లేదని తనకు తెల్సు. పందెం కడ్తే తను నెగ్గడం ఖాయం -. ఆ యాభై రూపాయలూ తనవి కావడం తథ్యం. తెగించాడు భద్రం.

"అయితే నా వీపుమీద పుట్టుమచ్చుందంటావ్?" అడిగాడు.

"అవునండీ. యాభై రూపాయలు పందెమన్నానుగా."

"పందెం పక్కా!"

"పక్కా" అన్నాడు పద్దయ్య సీరియస్‌గా.

అటూ యిటూ చూశాడు భద్రం. స్టాఫంతా ఎవరి పనో వాళ్ళున్నారు తననెవరూ గమనించడం లేదని గ్రహించి,

# సాహిత్యపు విలువలు పడిపోతున్నాయా?

తుఫాను వచ్చి వెళ్ళాక వంకాయల ధర తాళప్రమాణంగా లేచింది. ఐతే. వంకాయల విలువ హెచ్చిందని అనొచ్చునా? వంకాయ పేరు చెబితేనే కొంతమందికి జిహ్వ లేచొస్తుంది. "వంకాయవంటి కూరయు...." అన్నాడో కవి. అంచేత. వంకాయ విలవైందని అనగలమా? జీవితంలో ఏవి విలువైనవి? మనిషి దైహికంగా, మానసికంగా, సాంఘికంగా ఏవేవి లేకండా బతకలేడో అవే విలువైనవి అని అనుకోవచ్చు. ఈ వర్గంలోకి వంకాయ వస్తుందని అనుకోను. ఎంత రుచికరమైనా కానీ. మన దైహిక ఆరోగ్యానికి అది అంత ఆవశ్యకం కాదు. వెలుతురూ, గాలీ. నీరూ లాగ. ఐతే వీటికి వెల లేదే-విలువేకాని. 'The best things in life are free' అన్నాడో దొర. మానసికమైన గొప్ప అవసరాల్ని తీరుస్తుంది కనకనే సాహిత్యానికి విలవ. మన జీవితాన్ని అనుభవించటానికీ, ఆనందించటానికీ, అర్ధం చేసికోటానికీ, దీనికి అనువుగా మన చేతనని (Sensibility) నిశితపర్చుకోటానికి. సహకరిస్తుంది సాహిత్యం. ఇదే సాహిత్యపు విలవ. ఇదెలా తగ్గుతుంది?

Bad money drives out good money. అన్నారు ఆర్థికశాస్త్రవేత్తలు. సాహిత్య ప్రపంచంలో కూడా ఇలాంటిదే గోచరిస్తుంది. సులువుగా డబ్బు చేసుకునే కుహనా సాహిత్యం సత్ సాహిత్యాన్ని ముంచెయ్యటం చూస్తున్నాం. కొంతమంది స్వార్థపరులు సాహిత్యాన్ని తమతమ వ్యాపార ప్రయోజనాల కోసమో. రాజకీయ ప్రయోజనాల కోసమో అడ్డూ ఆటంకం లేకండా వాడుకుంటున్నారు. పత్రికలద్వారా బహిర్గతమై దేశాన్ని ముంచెత్తుతున్న మహిళా సాహిత్యంవీటిల్లో ఒకటి. దీనికి ముఖ్య అలంబన ఈమధ్య విపరీతంగా పెరిగిపోయిన మహిళా పాఠకులు. తమ Dull and drab మధ్యతరగతి జైలుజీవితంలోదొరకని Excitements - ప్రేమా, కన్నీళ్ళూ. సెంటిమెంట్సూ కలబోసి అందిస్తే దోసిళ్ళకొద్దీ పుచ్చుకుంటారు. చాలనే మాటే వినిపించదు. పత్రికల యజమానులకా బస్తాల కొద్దీ డబ్బు.

సాహిత్యాన్ని రాజకీయ ప్రయోజనాలకోసం systematicగా ఉపయోగించుకున్నవాళ్ళు కమ్యూనిస్టులు. 'ప్రజల కోసం సాహిత్యం' అనే నినాదాన్ని లేవదీసి తమ పార్టీ అవసరాల కోసం రచయితల్ని మహబాగా వాడుకున్నారు. గత ముప్ఫై ఏళ్ళుగా బీడుపడిన మన సాహిత్య క్షేత్రం దీని ఫలితమే.

ఐతే, దుస్సాహిత్యానికీ Bad money కీ సామ్యం ఇంతవరకే. దీన్ని పొడిగించటానికి వీల్లేదు. ఎందుకంటే, పాడు పద్యాలూ, ఆడ నవలలూ ముమ్మరంగా వచ్చినంత మాత్రాన సాహిత్యపు విలువలు పడిపోవు. వాటి వునికి కొద్దిమంది మహాత్ముల మస్తిష్కాల్లో కనక. అవి అక్కడ నిలబడి నిరంతరం జ్వలిస్తూ వుంటాయి. పాతాళంలో వీచే చెడుగాలులు వాటిని తాకలేవు.

ఏ యుగంలో చూసినా చెడు సాహిత్యానిదే బాహుళ్యం. మంచి సాహిత్యం చాలా అరుదుగా ఉద్భవిస్తుంది. మిగతావన్నీ తారాజువ్వల్లా కాస్సేపు మండి మాడిపోతే, అదొక్కటే ధ్రువతారలా నిశ్చలంగా వెలుగుతూ, సాహిత్యకారులకు మార్గదర్శి ఔతుంది. కనక, సాహిత్యపు విలువలు పడిపోవటమనే ప్రశ్నేలేదు. చెడుసాహిత్యపు ఉప్పెన వాటిని తాకలేదు కనక.

—ఇస్మాయిల్

---

చొక్కా విప్పి పద్దయ్యకు వీపు చూపించాడు. అక్కడ పుట్టుమచ్చ లేదు.

"అయ్యగారూ మీరే గెల్చారు"— పద్దయ్య వెళ్ళిపోయాడు. భద్రం యాభై రూపాయల్ని జేబులో వేసుకొన్నాడు.

సాయంత్రం అవడంతోనే యింటి పేటకై బయలుదేరాడు. యిల్లు దొరికింది. అడ్వాన్సుగా ముప్ఫయ్ రూపాయలిచ్చి, గుంటూరు బండెక్కాడు. గుంటూరునుంచి ఫామిలీ తీసుకొని మూడో రోజున తిరిగొచ్చాడు.

ఆఫీసుకు రావడంతోనే పద్దయ్యని పిల్చి. యాభై రూపాయలు తిరిగిచ్చేస్తూ. "పద్దయ్యా వుంచు" అన్నాడు.

"ఇదేంటి అయ్యగారూ!"

"నీ డబ్బు నా కెందుకోయ్?"

"నే నూరికే యివ్వలేదుగా! పందెంలో మీరు గెల్చుకొన్నారు పందెంలో ఓడిన డబ్బు మళ్ళీ ఎట్లా తీసుకొంటాను?" అన్నాడు పద్దయ్య.

"పిల్లలు గలోడివి నీ సొమ్ము నా కెందుకు? వుంచు" బలవంతం చేశాడు భద్రం.

"ఆ పోయింది నా డబ్బు కాదులెండి. అయినా నాకూ యాభై రూపాయలు వచ్చాయి" అన్నాడు పద్దయ్య.

"అదెలాగ?"

"మీరు కోపం తెచ్చుకోనంటే చెబుతాను."

"చెప్పు."

"మన యల్.డి.సి. కిష్టయ్యగారూ. టైపిస్ట్ వెంకటరత్నం గారూ నాతో పందెం కట్టారు."

"ఏమని?"

"మన యు.డి.సి. గారిని వచ్చిన రోజే ఆఫీస్‌లో చొక్కా విప్పిస్తే వంద రూపాయలిస్తామని. ఆ వంద నేను గెల్చుకొన్నాను."

"ఆఁ"

"అవునండీ: యింట్లో మా పెద్దదానికి జ్వరంగా వుండి. మందుకు డబ్బు ఎక్కడా దొరకలేదు. అందుకని డబ్బుకోసం కక్కుర్తిపడి ఈ పని చెయ్యాల్సొచ్చింది. క్షమించండి" అన్నాడు పద్దయ్య.

వీరభద్రానికి మతిపోయినంత పనయింది. ★


## గుప్త రోగములకు చికిత్స

మీలో యువకశక్తి నశించిందని మీరు బాధపడుతున్నారా? అయితే మా 'స్పెషల్ ధాతు పాష్టిక్ చూర్ణా'ను వాడి శీఘ్రస్ఖలనం, రాత్రి స్ఖలనం, పైల్సు మరియు అనేక రకాల దేహలోపాలకు పూర్తి చికిత్సను పొందండి. ఒక సీసా ధర రు. 14-00. పూర్తి కోర్సు రు. 35-00. స్త్రీలు కూడా వ్రాయవచ్చును. మీ ఉత్తరాలు రహస్యంగా వుంచబడును. వెంటనే వ్రాయండి. అడ్రసు :

UMA AYURVED BHAVAN,
P.o, Lal Bigha (Gaya)